వంతమానితునాకై ఓ పాపవిధంగా - నా
చింతదీర్చవిదేలనో - శ్రీచిత్రాభృంగా॥ మోస
కరుణజూడుమినన్ను - గరుడతురంగా - యిప॥
మరువకునీదాసునిఓ - మేఘశ్యామాంగా॥ మోస
రారనన్నేలుకోవోఓ - రఘుకులతరంగా - నా
కోరికలివ్వు శ్రీపరాం - కుశసుందరాంగా॥ మోస

ఆనందభైరవి ఆది తాళ.

మోహనాకారమాధవా - ననుబ్రోవజాల - హేశ్రీరఘువీరభూపాలా॥
మోహపాశమనుచీకటిలోను - మునిగిచాలనిపుడేగరుండ -
వాహనినునేలచితిక్లల - దేవ్వానామతివరములివ్వు॥ మోహ
గాలనీపదిముల్లేనమ్మితి - త్రిభువన - పతివలితనీవేనాగతి
నాలలాటలిఖితఫలము - నకునిన్నే మదినమ్మితిరా
భదవసేవింకనాపయి - కిడుతలవరాదుసుమ్మి॥ మోహ
జగ దిక్కులేదువేరునాకిక గనుకనీకే - మ్రొక్కితిననుబ్రోవవెజనక
ఆపద్బాంధవనామనవిదిని చేయుడిపికావబహీనీ
కెక్కువేమొయెఱుగనువాం కేశవమనోవాసవాజగ॥ మోహ

యెన్నటికినీదాసుఁడౌదునో। నిజదాసులతోనే। నెన్నఁడుచేరిగూడియా
కన్నతండ్రివై నీవింక॥ కఠినహృదయమువునాయింకనో (డుదునో
రన్నపరాంకుశదాసునియొక। విన్నపముచేకొనినన్నేలుమో। మోహ

మధ్యమావతి - ఆది - ౮౯.

రంగాకరుణించుగాంగరుడతు। రంగాభవభంగశుభాంగ। రంగా
అంగజజనకభు- జంగశయనవి- హంగగమనన- న్నాదరించుమాశ్రీ॥ రంగా
పొందుగనన్నిక- బ్రోవవుముహరినీ- కెందుకుదయనా- యందులేదుశ్రీ॥ రంగా
యెంతనివేడుదు- యేమిసేతుభగ- వంతుడనాయొక్క- హింసదీర్పుశ్రీ॥
రంగాధరణిపరాంకుశ- దాసుడుకోరిన- పరమలాసగుపర- వాసుదేవశ్రీ॥ రం

భైరవి - ఆది - ౯౦.

రాఘవా- నన్నేలుకోరాదా। రాఘవా
రాగద్వేషాదులను- రామడోగొట్టినుడ-
బాగుమీరగనన్ను- పాలనసేయవేమయ్య॥ రాఘవా
పాపకర్మములనే- బంధములనన్నెడ
బాపివేగనీవునా- పయిన్కృపయుంచుమయ్య॥ రాఘవా
నావలెదీనుని- నయముగబ్రోవను
నీవెగాకమరి- యెవరున్నారింకయ్య॥ రాఘవా
ధరణిపరాంకుశ- దాసుపైదయనేలి-
కరుణించకుంటేనన్నా- గాచేవారెవరయ్య॥ రాఘవా

———***———

మోహన। ఆది - ౯౧.

రాదానామీదనీదయ - శ్రీహరికీలిత। రాదా
రాదా నాపయినీదయ - లేదా వేణుగాన
నోదానికేదిమరి- యాదాధవహరరఘువరయిక॥ రాదా
చాలనమ్మియున్నాశ్రీ- లోలానన్నుబ్రోవయా
బాలమేలకృపాల- వాలాగిరిధరరఘువరయిక॥ రాదా
నీనామముమరచి- నానానేసేవాడను
గానానిన్నికవిడ- చెనామురహరరఘువరయిక॥ రాదా

రారా నామనవి చేకోరా శ్రీ - రఘుజా చ్చి
నా రామ వరాంకుశదాస - తారా నగధర రఘువర యిక॥ రారా

కృష్ణ ఉవాచ। శ్లో॥ సత్యం మాతా పితా జ్ఞానం ధర్మో భ్రాతా దయా సఖా।
శాంతిః పత్నీ క్షమా పుత్రః షడేతే మమ బాంధవాః॥

అను యీ శ్లోకార్థమును కీర్తనరూపముగా చెప్పినారు.

కాంభోజి - చాపు. ౯౨.

రామనామ మంత్ర - రహస్యము దొరికెనా - కింకేమింకేమి - సకల
కామక్రోధము బట్టి - కాల్చి వేసితినా కింకేమింకేమి॥ రామ
దిట్టముగను జగ - జెట్టి సేవకుడై తి - నింకేమింకేమి యముని
కంటె నొసట మంచి - పట్టె నామము బెట్టితి - నింకేమింకేమి॥ రామ
సకలమైన బంధు - జనులెల్ల నెడబాసి - తింకేమింకేమి - ఘన
అఖిల లోకేశుని - యాధీనమైతినా - కింకేమింకేమి॥ రామ
సత్యమే నను గన్న - తల్లి యాయెను నా - కింకేమింకేమి - మంచి
ముఖ్యమైన జ్ఞాన - మే తండ్రియాయెను నా - కింకేమింకేమి॥ రామ
ధర్మమే నా నిజ - తోడబుట్టువు నా - కింకేమింకేమి - మంచి
నిర్మలమైన దయ - నేనా స్నేహితుడాయెను - నింకేమింకేమి॥ రామ
శాంతమే నా కును - కులసతి యాయెను। నింకేమింకేమి సాక్ష
సాంతము సిక్కృపనె। క్షమయే పుత్రుడాయెను। నింకేమింకేమి॥ రామ
ఈ యారుగురులు నా। కిష్టబాంధవులైరి। యింకేమింకేమి। దుష్ట
మాయావాదుల। బంధము వీడితి। నింకేమింకేమి॥ రామ
తిరువేంగడ తాతా। చార్యులు నా దేశికులై - రింకేమింకేమి। యీ
ధరలో వరాంకుశ। దాసానుదాసుడై - తింకేమి॥ రామ

నాదనామక్రియ - ఆది. ౯౩.

రామ రామ రామ సీతా। రామ రామ రామ సీతా॥ రామ
రామా మానుష వేషవినోదా। కామారి వినుతాంబుజపాదా
నామాటలు విని కొసరి నీవిప్పుడు। నారాయణ సన్నేల కోరాదా॥ రామ
నాపై యింతయు నీ దయ లేదా। ఓ పశుపతి కార్ముక విచ్ఛేదా
నీ పదయుగళము నమ్మితి నికనా। యాపద దీర్చి కాపాడగ రాదా। రామ

కేశవ నీకోపము నామీద। జేసితే నీకు పక్షితీరయుగాదా
వాసిగ నాపరితాపములనణఘు। వగవేగ మొయికమాన్పగరాదా॥ రామ
ఈ భువనిలో నాతో సరివారా। లోయాత్మజబాంధవకులనాథా
నాయాత్మ నుదయులో ప్రారాఘవ- నీయాధీనము జేసుకోరాదా॥ రామ
నా మొరలనీ చెవులకు వినలేదా- శ్యామాంగా నీకిది మర్యాదా
కామజనక నేమీతిగనయినను- కడతేరే మార్గము చూపరాదా॥ రామా
సిరివర నాపయి నీకింత బిరుదా। స్మరసుందర కరిగజపతివరదా
ధరలో పరాంకుశదాసుని- దడవక వెరవకుమని చెప్పరాదా॥ రామ

జంఝూటి- ఆది- ౯౪-

రామ రామా రామ- రామ రామా రామ- రామ రామా రామ- రారా
సామజవరదుడవని నిన్ను- జాలనమ్మియున్నారా॥ రామ
నారదనుత పాదపద్మ నాతో- నయముగ బల్కవేరా
చెరగన్న నినన్ను నిలువరా- శ్రీమానసవిహారా॥ రామ
నాపాలిటి పెన్నిధనమని నే- నీపాలబడినారా
కాపాడి నన్ను రక్షించు రామా- కరుణాసింధుగంభీరా। రామ
నిన్ను వినా యికవేరే దిక్కు లేదు- నిత్యానందసుకుమారా
విన్నపములు గైకొని యిప్పుడు- మన్నన చెయు రఘువీరా॥ రామ
పదిరెండు పేర్లుగల్గినస్వామి- పంతమేల చేసేవురా
యదుకులచంద్ర నన్ను మరచేది। యిది నీకు ఘనమటరా। రామ
మా కావస్థలు లేకుండ నన్ను- మహిలో జేబట్టుకోరా
ధరణి పరాంకుశదాసుపైని- దయజూడు వేగ సారా॥ రామ

శ్రీ రాగము- ఆది- ౯౫-

రామ శ్రీహరి నన్ను- రక్షించుహరి- తామసమేల నాపైని- దయజూడుహరి
నాపాలి ధనమని నే- నమ్మితి హరి ఓ గోపాల నా కోరిక గైకొను సదీశ్వర హరి॥
నిన్నెడబాసి యుండలే- పింక నే హరి నన్ను- కన్నడసేయక నీవు- కావరా హరి
ధారుణి శ్రీ పరాంకుశ- దాసునేలు హరి యేమి-
కారణమిక నీమనసు- కరుగదా హరి॥ రామ

ఆనందభైరవి - చాపు - ౯౬.

రామసంకీర్తనసాధనమే నిత్య - కామాదులను విడనాడండి॥

సాధుసజ్జనులతో గూడియుండేవాడి - స్వామి నామము నిర్మాయముగా నుండి। రామ

దీనులపయి దయ బెట్టుండి యాతర - దేవతలను బట్టి నెట్టుడీ। రామ

కృష్ణవిహారము బట్టుడి శ్రీవైకుంఠభోగము కొల్లగొట్టుండి। రామ

పాపములకు చాల వెరవండి హరి - భజనము సదా మీరు నేయండి॥ రామ

రాగద్వేషాదులను మరవండి శ్రీప - రాంకుశదాసులై యుండండి॥ రామ

అసావేరి - ఆది - ౯౭.

రామా నను గాపురాగ్రజ్యప - రతిసమునహరణా॥ రామా

భూమినాథకుల - భూషణ రఘువర.

భూమిజనాయక - పురుషోత్తమ సీతా॥ రామా

వరమతి కైకేయి - వరమున గానకేగి.

ఖరదూషణాదుల - ఖండించిన సీతా॥ రామా

పాతకరావణుడు - సీతను జేకొన్న -

రీతి జటాయువు - చేతను విన్న సీతా॥ రామా

కోతులందరుగూడి - సేతుబంధనము జేసి.

పాతకరావణుని - భూస్థాపనచేసిన సీతా॥ రామా

వీభీషణునకు పట్టాభిషేకముజేసి -

సీతను జేకొన్న - శ్రీరామజనక సీతా। రామా

సకలసుర ... సన్నుత ...

పుష్పకమునెక్కి నిజ పురి ... సీతా॥ రామా

... ...

పట్టాభిరామ ... ...। రామా

ధరపరాంకుశదాస - ముని ... ... భూరి

కరుణారసముజల్లి - గాచిన సీతా. రామా

పున్నాగవరాళి - చాపు ౯౮.

రామా నను రక్షించు - మారజనక రామా॥

రామా నను గావ ... మాయావకుల - సోమాధరగణ ... ప్రేమ ... రఘు। రామా

నాథానసురక్షించు- హారేఘు-నాథానసురక్షించు
నాథానసుబ్రోవ రాదావరసిజ- పాదానీవాడ- గాదాహరేఘు॥ రామా
ధీరానసురక్షించు- హారేఘు- ధీరానసురక్షించు
ధీరాచలసమ। ధీరాసిగన్న సంచారా త్రిభువనో-ద్ధారాహరేఘు॥ రామా
శ్రీశానసురక్షించు- హారేజగ- దీశానసురక్షించు
శ్రీశాభవభయవి- నాశా శ్రీపరాంకుశ- దాసార్చిత శ్రీని-వాసాహరేఘు॥
రామా-

మోహన- చాపు - ౯౯-

రామానన్నేలుకోమి। రాంకే। తామసమేలనా స్వామి॥ రామా
ప్రేమమీరగనిటు రామి సే- విలిదినో యున్నేను. రామా
సంతయుసదగునాపంచ దా- కృప జూపరా సిజపాదా
చెంతిరక్షకనాలోనా దా- నన్నా- దరించక్కనేనీవాడగాదా॥ రామా
శంకజాగేలచేసేవ్రా నా- సంకటములు బాపరావో
పంకజాక్షబ్రోవలేవ్రా నాపాలి దైవమా నావో॥ రామా
దాజాపిననెన్నలుకోరా యోగి- సం తినాలోనా బ్రోవవేరా
కోరికలీ యనిటు రారా- పరాంకుశదాసహృదయ విహారా॥ రామా

బేహాగు- ఆది- ౧౦౦-

రామానన్నేలుకోరా- హగేశీ తా- అతి
ప్రేమతో జల్ధిగ- ధీరానే నమ్మినారా- రామా
నేనీవాడనుగానా- దయ- రానిక్షణమే- మినాపయిదరలో॥ రామా
నాతో మాట్లాడరాదా- లక్ష్మీ- చేతోనివాస యేమి- సేతునికమీద॥ రామా
పామరత్వముదోలి- వేగ- శ్రీమత్పరాంకుశ- దాసునిదయనేలి రామా

సావేరి- చాపు ౧౦౧-

రామానిన్నే నెరనమ్మియున్నారా- కల్యాణగుణ.
ధామానిన్నే నెరనమ్మియున్నారా॥
తామరసాక్షయి ధరణిలో వేగమె
నామొరవిని. నన్నాగ్రహంసేయక॥ రామా

కరుణాసాగర నను బ్రోవరాదా నేను - మిత్రహితాలోపము నీవర భక్తఫలము నాకేకాలము
రిపుజాగాదిని- కరుణాకటాక్షించుము సిరివరకేశవ- సేవకోత్తముడ॥ రామా
దీనజనరక్షక నీదయ రాదా నాయెడ్ల నీకు - ధర్మముగా జేసిన నన్నేలుకోవా
మానవపతినీ మరుగుజొచ్చితినా । మానసమునను మాపులుకోటి నో ॥
రామా॥ దాసవాత్సల్య నీ శ్రీముక్తి శ్రీరామా - నీపాదపద్మ - సేవని జేసిన నన్నే
లుకోరా- దాసవరదభద్ర, చలితపరాకుశ, దాసహృదయములో లానదినా
దా॥ రామా॥

పున్నాగవరాళి - రూపకం - ౧౦౨.

రామా మంగళధామా- ఆశ్రిత [illegible] దాసపోషణా- నీ
నామామృతపానమునే- సేవించి [illegible] కోరితిరా॥ రామా

నీ నామము మదిలో నే నా- [illegible] గతి
గాన్నా వేరెవరు నా స్వామీ- దాసుల పరిపాలనా॥ రామా

పాదాంబుజములు నమ్మితి - ప్రహ్లాదవరద పాహి దాసానే
నీ దారికి రాలేదా- రామా యిపుడైన దయరావా॥ రామా

[illegible] దుష్టులలో న్నిసింహావతారిణి - [illegible] యింక
నాదూటలు గై కొమ్మన్న [illegible]॥ రామా

రారా చలపాదదారి [illegible] ధీరా. ప్రసన్నా [illegible] విడచిపోకారా- నా
ఘోరాపద గొట్టవేరా- ఓరామా త్యాగధీరా॥ రామా

భామాపరి నుత వేషా మణి- భూమావరమ్ము దిభూషా- వేద
ఘోషాజలనిధి శోషా జన- పోషా పరాంకుశ తోషా॥ రామా

బిలహరి - ఆది - ౧౦౩-

రామా వేగమే నను బ్రోవు - రఘుతిలకా॥ రామా

రామా నన్నేలు రఘుకులో - ద్ధామా మోహిని సుకరణిజ
ప్రేమతడ వేల జలధర- శ్యామ [illegible] జగదభి॥ రామా

యేమి కారణము నామీద నా- స్వామి పిలిచితే నా యనవి
దేమి నా యొద్దశిక్ష [illegible] రఘువంశ జగదభి॥ రామా


పాదమువే సేవించిన వానను- కాదు నా పయికి జేల దయ
రాదు నిను వినా వేరెదిక్కు- లేదు [illegible] జగదభి॥ రామా

వాసవార్చితబుధజనో- ల్లాసకరుణించుమిదన్ని క
మోసబుచ్చకపరాంకుశ- దాసపోషకజగదభి॥ రామ



నాదనామక్రియ - ఆది- ౧౦౪-

రారమణీసతిపతి నాపై దయరాదరామచంద్రా॥
భూరిక్రిపాజలధేపలుకుమిమోక - సారిరామచంద్రా- రారమణీ
నామతికోరిక లన్ని దీర్చవా- న్నను రామచంద్రా
నీమతిలోననునుదచియుండువిధ- మేమో రామచంద్రా॥ రారమణీ
బాగుగనీపాదార్చనను సేతుగో- పాలరామచంద్రా
త్యాగమేసను గణించుగరఘుకుల- వీరరామచంద్రా॥ రారమణీ
నీవేనాగతియని నమ్మితినను- న్నించు రామచంద్రా
నావలెదీనుని బ్రోచుటకీతిగాదె- నమ్ము రామచంద్రా॥ రారమణీ
నాదుల్లాండదిక నాతో నేను నీ . వాద రామంచంద్రా
నాదురాపదలుబాపనీ కేశవ. ణ టిరామచంద్రా॥ రారమణీ
మరువకననునీదొరతనమునపర - మీర రామచంద్రా
ధరణిపరాంకుశదాసు- నేలునా- తండ్రి రామచంద్రా॥ రారమణీ



పున్నాగవరాళి- చాపు- ౧౦౫-

రారరఘునాయకా- వేగనన్నేలు- కోరసేయక-
రారదశరథ- రాజకుమారసు- ధీరననుబ్రోవ- వేరహరితండ్రి- రార
దీనజనపోషక- రక్షించుమో - దానవకులాంతక
నేనీవాడను। గానీకోపము। మానిననువేగ। మన్నించరాతండ్రి। రార
నీవేనాగతియని। యిమ్మహిలో- నిన్నే నెరనమ్మితి
రారనన్నేలు- కావయోదేవాది- దేవపలుకకున్నావేలరాతండ్రి- రార
శ్రీశతీరమణా- పరాంకుశ- దాససుతచరణా
మోసబుచ్చకురా- స్వామినాయొక్క- గాసదీర్చనిదేసమయముతండ్రి-రా

నీలాంబరి - ఆది - ౧౦౬.

రారా రాఘు- వీరనామనవిచే- కోరావేగమే రామచంద్రా-
పారావారగ- భీరనిన్నె నమ్మి నీ- పాలబడితి రామచంద్రా। రారా
నేనీవాడను। గానయిన్నా హింలోన- నేలకోరాద రామచంద్రా.
వైదేహీరజాతనయ। నానేనిహి సల। కౌర్యజాలను రామచంద్రా। రారా
సారము లేనిసం। సారములో సెటిక్కి- చాల నొచ్చితి రామచంద్రా॥
ఘోరపాపముద్రుంచి। కోరికలాసగనీ। భారమేకాదా రామచంద్రా। రా
మరణావస్థలు లేక- మాధవ సన్నిమ్మహింలో- మన్నించరాదా రామచంద్రా॥
ధరణిలో పరాంకుశ- దాసుడ నన్ను నీ-దయజూచియేలు రామచంద్రా॥ రారా

సాంధనాసుక్రియ- ఆది- ౧౦౭.

రారా రా శ్రీరమాపతేనా॥ రక్షింప సింగారమాపతే-
మరుగుజొచ్చితి రమాపతే నా - వరమివ్వగ రమాపతే। రారా
ముక్తినొసగు రారమాపతే నను- మోసము జేయకు రమాపతే॥ రారా
పాలబడితి రారమాపతే నాతో - బల్కవిదే రమాపతే॥ రారా
పరమపురుష రా రమాపతే యింత। పరాకేలనో రమాపతే॥ రారా
వంతము వద్దురా రమాపతే శ్రీ - పరాంకుశ నామా రమాపతే॥ రారా

పున్నాగవరాళి- ఆది- ౧౦౮.

లచ్చిమగరా వచ్చిబ్రోవరా- నాకోర్కె నొసగి - నన్నుచ్చ నాడ వేమిరా
వచ్చివిల్లు కరశంఖచక్రధర- యిచ్చట నిన్ను నమ్మి-
వచ్చినా నొక మాట నేగను- యోచించకు గబ్బిపోయకురా॥ లచ్చి
మంచిమాటలో మొగము జూపరా- చూరకయుంటె
కొంచాన నేవిడువజాలరా - సంసారబాధ
లుంచకుండ తెగదీర్చరా। నీసు గానక నే
చంచలబడుచున్నానురా- వేగమె పాలించరా నే దాళజాలరా
మెచ్చిమురామరయని- మించివలికిన చెంచుహానిక
కుంచినావని మొంచినరలో - సంచితంబుగ నమ్మినానురా॥ లచ్చి

ఓగగర్ను లజూచిపోదురా- లేకుంచెనిన్ను
సూరకేలిడజాలనసుకోరా- యొకమనవినీవు
మేరుధీరా మేలవినవేరా। దశకంఠమతవి
దారశూరవేగగావరా-రాజాధిపులో- ద్ధారనాపై గరుణజూడరా
హిరరాఘవనామతివి- చారదూరముదోలినన్నిక
గారవించకపోతేనిన్ను- దూరినిందలుసేతురావ్రా॥ లచ్చి
సీతా రామదయజూడరా- వేదసదీర్ఘ
దాతవై రక్షించరాదురా- భూలోకమునప్రఖ
ఖ్యాతిగానన్నేలవేమిరా- అన్యాయ్యోయేమి
సేతునేనన్యాడకానురా- లోకేశనన్ను- పాతకుండనితలచినావురా
రాతినాతిగజేసినమహా- రాజపూజిపతీవేనా
దాతవై వెలసినపరాంకుశ- దాసునేలిరక్షించురా॥ లచ్చి

యమునాకల్యాణి- అది- ౧౦౯-
వందనంవందనం- పర- వాసుదేవా।వందనం।

వందనమిదోనీవునా। యందుదయజూచివుడె
పొందుగావేగమెనన్ను- బ్రోవలేవా॥ వందనం
నెమ్మదిలోనీపాదమే నమ్మియున్నానుజాలనీ
విమ్మహిలోవేగమేన - న్నేలలేవా॥ వందనం
శూరజనకనామీద- నేరమెంచకవేగనా
ఘోరపాపములన్నిబో- గొట్టలేవా॥ వందనం
ఉంకివరదుడవని - చెంతజేరితినాయొక్క
చింతదీర్చవేగమెర-క్షించలేవా॥ వందనం
పక్షికేతననీవుప్ర- త్యక్షమైయాంతక్షణమే
పక్షముతోవచ్చినాచేయి - పట్టలేవా॥ వందనం
భూసుతాహితనిన్నునే- నాసించితిపరాంకుశ
దాసునివేగమెదరి- జేర్చలేవా॥ వందనం

సహాన చాపు. ౧౧౦.

వందనమిదిగో రారాజా- భక్త- బృందనన్నుతపదాంభోజా॥

వందనమిదిగో గో- విందసన్ముని జన- వందితచరణార। విందములకు నా॥ వంద

అంజనిసుతవాహ దేవా- రఘు। కుంజరనను వేగ బ్రోవ। మన

రంజనతో నిటు రావా। చేర। రమ్మని కరుణింపలేవా

రంజిత శ్రీపద- కంజములకు నే। నంజలి జేసెద॥ మంజులభాషణ॥ వంద

చేతులార గ భూజ సేతు-నా- చింతలూక్కట బాపజూతు। ఘన

జాతనయనదండము వేతు- నా। పాతకములపడద్రోతు

భూతలమందున। దాతవై వెలసిన ప్రఖ్యాతిగ నన్నేలుకమలజాచిత నీకు॥ వం

సాధుజనావనపోషా- కమల। పాదసుందర సత్యభాషా। దివ్య

కోదండధర రాజవేషా। వరాం- కుశదాసహృదయాబ్జతోషా

ఈధరణిలోపల- నిప్పుడే నను బ్రోవ- రాదా నాపై దయ- లేదా శ్రీహరి నీకు॥ వం

—*—

జంఝూటి- ఆది. ౧౧౧-

వదలకురా నా చేయి- వందలకు రారావ॥

వదలకురా నా చేయి, వసుధలోపల నిక.

కొందవలన్నియు దీర్చ్చ- కోపము వద్దు నా స్వామి॥ వదలకు

సతతము నీవే నా- గతియని నమ్మితి-

పతితపావన నన్ను- పాలించరా నా స్వామి॥ వదలకు

సంసారబాధల చే- జాలనొచ్చితి నిక-

హింసకోర్వజాలనే - నేమిసేతు నా స్వామి॥ పదలకు

రక్షణ చేయరాప - రాంకుశదాసు నిక

పక్షివాహన నాపై- పంతమేల నా స్వామి॥ వదలకు

ముఖారి. ఆది-౧౧౨-


శరణాగతార్తభవధయహారణా- శ్రీజానకీరమణా॥

శరణాకరదివ్య- చరణారవిందో- శరణాపరిస్థితి- గరుణించవేడ। శరణా

నిన్నే నెరనమ్మియున్నారా- రఘువంశోద్ధారా- నన్నే రక్షించుటకు మా

రాగన్న డసేయక- పన్నగశయన నా- విన్నపములు విని- మన్ననలొసగు మో

నీపాదములె నాగతియంటి- నీమహిమవింటి- నాపాలిదైవమనిశరణంటి ;
నేపురుగగనాదు। రావదలను నెడ।బాపి వేగమెనను-చాలనచేయుమెకో। శర
విమూరకసన్నిక్షత్రపోవృధరేశా-శ్రీమత్పరాంకుశ-నామాశతకోటితపనసంకా
శానామతిలోనీదివ్య-నామసంకీర్తన-నేమరకనుదయ - నేలిరక్షించుమో



ఆనందభైరవి- అది-౧౧౩-

శరణుశరణుశరణు రాఘవా। దయచాలసిల్పి-స్వామినన్ను సంతరించవా-
ఉరగశయన గరుడవాహనా। నెవిలిచిలనో-
హెచ్చాయనవిదేమిజగన్మోహనా॥ శరణు
భక్తవత్సలనావరమివ్వరా- లేకుంటేలోకులు-
పకపకపకపకనిసనవ్వరా॥ శరణు
భవసాగరములోనద్రోయకా। నాపాపములను-
పరిహారింపజేయుమో లక్ష్మీనాయకా॥ శరణు
నాపయినీకింకనింతపరాఙ్ముఖమా- నన్నేలకున్నది-
న్యాయముగాదు నాపాలిదైవమా॥ శరణు

ధరలోపలపరాంకుశదాసుని। దడవకుమని చెప్పి.
దరిజేర్చుమో నన్ భక్తచింతామణి॥ శరణు

శంకరాభరణము। చాపు- ౧౧౪-

శ్రీరామచంద్రనీ- శ్రీపాదములకు నే మ్రొక్క లేదా। నన్ను
ఊరకనీవిట్లు- యూరడించేదినీకు- ధర్మమాధర్మమా। శ్రీరామ
పన్నగశాయియా। పగదీర్చునని విన్న-వించలేదా-నన్ను
మన్ననసేయక- యున్నావునీకిది- ధర్మమాధర్మమా। శ్రీరామ
ధరణిపయినీ వేనా- తలిదండ్రియనినిన్ను - దలచలేదా - నాగ
ధరనాపై సుంతయిన- దయరాకున్నదినీకు- ధర్మమాధర్మమా। శ్రీరామ
నీరజనాభనే- నియమములో నిన్ను గొల్వలేదా- నా
కోరికలనుదీర్చ- కున్నావునీకిది- ధర్మమాధర్మమా॥ శ్రీరామ

ఫాలాక్షునకు నిన్ను - బతిమాలి తపము జేసి - నేపలేదా - దయ
చాలని కీపిపరి - పాలించకున్నది - ధర్మమా ధర్మమా ॥ శ్రీరామ

నాపాలిధనమని । నరనాథ నేనిన్ను - నమ్మలేదా - నన్ను
చేపట్టిబ్రోవక । చెయిజారవిడిచేది । ధర్మమా ధర్మమా ॥ శ్రీరామ

తులసిచేమంతిపూ । న్నలతో నేనిను బూజ । సేయలేదా । భాను
కులచంద్ర నాపైని - కోపమేంచుట నీకు - ధర్మమా ధర్మమా ॥ శ్రీరామ

పలువిధవేషని - దయజూచి గాచన - స్మృతిలేదా - పరాం
కుశదాసు మనవిచే । కొని బ్రోవకున్నది । ధర్మమా ధర్మమా ॥ శ్రీరామ

ధన్యాసి. ఆది. ౧౦౫.

శ్రీరాముల నామామృతపానము । చేసిన ధన్యత యెన్నటికో ॥
మారజనకుని చరణాంబుజములకు - మ్రొక్కుట యెన్నటికో ॥ శ్రీరామ

హరిదాసుల సంగములో గూడి నే । నాట్యము లాడుట యెన్నటికో
నగహరిసంకీర్తనములు పాడి నే - నటనము లాడుట యెన్నటికో ॥ శ్రీరామ

కరములు దంబుగ తాళము లొత్తి - ఘనముగ పాడుట యెన్నటికో
నిరతము కాళ్లకు గజ్జలు కట్టి - నిలువున నాడుట యెన్నటికో ॥ శ్రీరామ

తెప్పక సంసారాంబుధి దాటను - ఇప్పుడు నే నెన్నటికో
చప్పనగా నీ సకలబంధములు - జారిపోవు టెన్నటికో ॥ శ్రీరామ

దుష్టసంసారమను స్వప్నము - దోసము పోవుట యెన్నటికో
కష్టములను దీర్చెడు ఘనరామ - ... యెన్నటికో ॥ శ్రీరామ

తామసగుణములను పెకలించి - ... యెన్నటికో
కామక్రోధములను షడ్వర్గములను - గాల్చి పసిగ జేయు టెన్నటికో ॥ శ్రీరామ

పొన్నలతులసి చేమంతులతో హరి - పూజలు చేసే దెన్నటికో
ఉన్నతముగ హరిపదములు గని నే - నుత్సాహము పడు టెన్నటికో ॥ శ్రీరామ

పరమభక్తుల - పాదధూళి నా - శిరమున దాల్చే దెన్నటికో
ధరణి పరాంకుశ - దాసుని సేవిన - దొరదయ గలిగే దెన్నటికో ॥ శ్రీరామ

ముఖారి- చాపు- ౧౧౬-

సద్దు సేయక వినుమీ- రామా యిక- నద్దు పరాకు సుమీ-

ఇద్దరిలోనా - వద్దికనన్నుబ - సిద్ధముగా నేలుమీ- నాతో

పద్దులాడితే సిరి- సిద్ధపడుదు నీతో- యుద్ధమునకు నేజుమీ రామ॥ సద్దు

గ్రక్కున గాచినీ- పక్క జేర్చితే మంచి- ముక్కు వేతును గనుమీ లేక

లెక్కపెట్టక నన్ను- ధిక్కరించితే దాన- మెక్కు పెట్టుదు నేనుమీ॥ స

దిట్టముగను జగ- ద్ధట్ట గ్రక్కున నా చెయి- పట్టి దయ జూడుమీ- లేక

గట్టిగ పట్టి నే- కొట్టి తాడున నిన్ను - గట్టి వేతును నే జుమీ స

కల్లరివాడని- గొల్లబుద్ధి కనాతో - జెల్లదు సరసమీ యుమీ- లే

ముల్లోకమేలు శ్రీ వల్లభ నీ సీమ కొల్లబెట్టుదు నేసుమీ॥ స

ధర్మమసి లోనా ను- పక్ష నరులను గాన్పించ నగు బాధలు దీర్చు మీ యిం

మర్మముగాను నె- దుర్మార్గ వనిసేతు- నిర్మల రూపసుమీ॥ స

నవ్వు మొగముజూపి నవ్వ నా క్షేమము నువ్వు గోపాలస్వామి నీవు

రవ్వ సేయక వర మివ్వ యిక నిది- నవ్వుల గాదు సుమీ। స

దబ్బర మాయనయ్య గబ్బు నేహామునికి సుబ్బ గరంగ జేయుమీ- వర

మబ్బక వీడనుమి నిబ్బబ్బ గోవ నా॥ దెబ్బ జూపెదు నేసుమీ॥ స

అందముగను నేని- ముందర నటనమాడి సందడు గూలీ యుమి లేక

అందరెరుగ నిన్ను - బంధించి నాజీవ। మందు కొందును నేసుమీ॥ స

భిన్నె నా పాపము- లన్ని యుబో గొట్టి- నన్ను మన్నన చేయుమి- సుప్రస

పన్న నీకన్నది కన్నా నెరుగరు నన్ను రక్షించుమని॥ స

చెంచువానికన్న- నెంచదగని పాప- మించి చేసితినో స్వామి- యింత

వంచన మది యేల। యెంచేవు నాపయిని కించపాటు గూడదుమి॥ స

అప్పా నీమహిమ నే- జెప్ప దగనే నాథ- కొప్పడ గొనుమి- మాట

తప్పక నామది నొప్పి దీర్చిన నిప్పుడేమేలు సుమీ॥ స

అహంకారమణగిని- రాహంకారు దైతని - కింకరుని గనేలుమి దివ్యా

లంకార నాపయిని శంకలెంచక నే - పరాంకుశదాసజుమీ॥ స

కమాసు- ఆది- ౧౧౭.

సేవదొరికె నేడు శేష- శయనుని శ్రీపాదయుగళ- సేవ
ఈవసుధలోనిటువంటిసేవ- మెవరున్నారికజూడనుదివ్య॥ సేవ
మానవప్రాతములు సకలస- న్మానిదేవతాదిఋషులు
కానరానిసీమూర్తినే- గనుగొంటిని నాకన్నులదివ్య॥ సేవ
ఈవరకు నే జేసినతప- మిందే గనికధ గలో
పావనునిగా నైతినినాడు- భాగ్యమే మానిపల్కుదు దివ్య॥ సేవ
వేయుగన్నులు చాలునా నీ- వేడుకలను జూడ శేష
శాయి శ్రీపరాంకుశదాసు- జన్మసాఫల్యమాయెనుదివ్య॥ సేవ



మోహన- చాపు - ౧౧౮.

స్వామినా మొరవినవే- సీతాపతి రామ- స్వామి॥
స్వామినా మొరవిన - వేమి గరుకైననేలు
కోమి నయముతోనిటు రామకోదండరామ॥ స్వామి
ధీరా నామనవి చే- కొరా సకల శ్రుతి
సారా ననుబ్రోవవి- దేరా అయోధ్య రామ॥ స్వామి
నీపాదమె నమ్మితి- నాపాపములు త్రుంచి
కాపాడి రక్షించురా - గోపాలక ఓరామ। స్వామి
వాసవార్చిత నన్ను. మోసబుచ్చక మజనో
ల్లాస శ్రీపరాంకుశ - దాసపోషకరామ॥ స్వామి

పున్నాగవరాళి- చాపు. ౧౧౯-

స్వామినీ నగు మోము జూపవి- దేమి కారణ మోవిచారగవి.
దారణాథ యశిహారణా॥
వెతలిడివి నిన్న భయమును నీ- వాడన నినన్నాదరించుద
యాకరాస మగుణాకరా॥ స్వామి
నన్ను బ్రోచుటకర్త నీవని- నమ్మియున్న పిలోనీ కేశవ-
ణంటినీ మరులుకొంటినీ। స్వామి
సతతము నీ సేవ జేసెద- సకలకలుషము త్రుంచి కరుణతో,
గావరా ఓ మోహన దేవరా॥ స్వామి

గాసిబెట్టక వేగ మేదయ- జేసినా యొక్క పాపములబో
గొట్టరానను జేబట్టరా॥ స్వామి
సకలశుభసంపత్ప్రదాయక- శరణుజొచ్చితినీవ్వనన్నెడ-
బాయకాలక్ష్మీనాయకా॥ స్వామి
ఎన్నివిధములచేత నేనిను - విన్నవించినబల్కవేమిది-
ధర్మమా సాధుపక్షపాతమా॥ స్వామి
నిన్ను నే నేడబాసియుకసర- నిమునమ్ముండనుగనుక నన్నిపు-
డేలరా పరాకేలరా॥ స్వామి
తాపత్రయములదీర్చి నన్ గాక- దాసజూపవ జెలమునాకతి-
పాహినా జగన్మోహనా- స్వామి
నీపదధ్యానంబులేసియా - పాపజన్మములెందుకిస్తివి-
రాఘువా వీరరాఘువా॥ స్వామి
ఎన్ని జన్మములెత్తుచును ని- న్నెపుడు గన్నులజూతు శ్రితకర
రూపకాభక్తపోషణా॥ స్వామి
మనసులో చంచలము మాన్పి- నినుభజింపగజేయు గోకుల-
నందనా సుజనవందనా- స్వామి
దుష్టబాధలనణచి వేగనా- కిష్టమిదా కనిన్ను నేపో-
నివ్వరా వరమివ్వరా- స్వామి
పట్టిమాయ లిదేలనను జే- పట్టిబ్రోవకనిన్ను నేవిడ-
జేనరా కోపము మానురా॥ స్వామి
హితవుగలమతు లొసగినను- సుతునిగాంచితి తుససినర
నమ్మితి బ్రోవసమ్మతి॥ స్వామి
ధరపరాంకుశదాసు కోరిన- వరములియ్యను దొడ్డదాతని-
వేసరినర కేసరీ- స్వామి



నాదనామక్రియ- చాపు- ౧౨౦-

హరినన్నుబ్రోవవిదేరా. నా-దురితములనుబరిహరింపజేయరా॥ హరి
నాగమదనాసుర కాలా-నన్ను- పన్నించవిదియేల-మదనగోపాలా
ఘోరమా నీకునన్నేలా- యిది- బహుచక్కదనముసద్భక్తానుకూలా॥ హరి

వరగుణాకర శ్రీముకుంద నన్ను - వంచింపకిక కరివరదగోవిందా
మరుగుజొచ్చితిని త్యాసంద। నామతిపతిని నిన్ను పన్నగశయన ముచుకుందా॥ హరి
నాకులదైవమ రారా నన్నే - నమ్మినవాన్నేలు - నవనీతచోరా
గోకులనందకుమారా। పరాంకుశదాసునిసుపోష। కోరికలీరా॥ హరి

ముఖారి-చాపు- ౧౨౧.

హరిభక్తపాలహరి-నన్ను దరిచేర్చనీవేసరి॥
కరిమొరవిని నీవు-గ్రాహంబునను కరిని గాచి మకరమునిడిచినావు హరి-అతి
త్వరితముగను నాదు। దురితములను హరి-హరియింపవేగ రారా హరి॥ హరి
బాగుగనీపాదపద్మము వేసదా భజనసేసెదను హరి-అను
రాగముతో నాదు। రాపాపలను బాపి రక్షణ సేయుమా హరి॥ హరి
ఆపన్నవరదా జో హరియ జేసెదనన్ను - రక్షించు శ్రీహరి। ఘోర
పాపములను ద్రుంచి పరమపురుష వేగ। పాలించవేమనో హరి। హరి
మొరవినిసద్భక్త- వరులను బ్రోచెడి। గొప్పదేవా సెహరి-యీ
ధరలోపరాంకుశ। దాసానుదాసులను। దాసుని చేయుము హరి॥ హరి

పోలీసుడు పోయినప్పుడు చూసిన కీర్తన.



మధ్యమావతి-చాపు - ౧౨౨.

ఉన్నాడో లేడో - నా హరి యిప్పుడు। ఉన్నాడో॥
మున్నుగరినేలిన- ముకుందుడిప్పుడు వా। ఉన్నాడో॥
హరిచరణము లేమునకాధారమనియు
వరప్రహ్లాదునేలిన-వరదుడిప్పుడు వా॥ ఉన్నాడో
శరణుజొచ్చినవిభీషణునకభయమిచ్చి
కరుణనేలినదొడ్డ- ఘనరాముడిప్పుడు వా॥ ఉన్నాడో
ఆపత్కాలమునందు-నాకృష్ణాయనినయా
ద్రౌపదినేలిన- ధన్యుడిప్పుడు వా॥ ఉన్నాడో
భక్తజనులకున్న- భయముని వారింప
శక్తిగలిగినయా- సర్వజ్ఞుడిప్పుడు వా- ఉన్నాడో
వాసిగపరాంకుశ- దాసజనులకృప
జేసరక్షించుయా- శ్రీనాథుడిప్పుడు వా॥ ఉన్నాడో

దశరథబాలా-నినునమ్మితి-దయజూడుబాలా
పశుపతికార్ముక-భంజనకులదైత్య-దళనముఖవిదళన-త్రాహిమాయన్నాను
భూపతిపాలా-పరాంకుశ-దాసానుకూలా
నీసహాయముగాని-నేసన్నుతించెద- వాసవాద్యఖిలసురవందనమంటును। ప

సౌరాష్ట్రము- చాపు-౧౨౫-

భక్తవత్సల శ్రీహరిరారా- బాగుమీరగనన్నేలుకోరా.
ముక్తిదాయక కోరకుచ్చకురా- మునమునన్నె నమ్మియున్నారా। భక్త
నన్నుగరుణింపక దయరాదా- నాపాలిటిదైవము నీవకాదా
నిన్నెనిక్కముగనమ్మలేదా। నీలకంఠసారసవిచ్ఛేదా॥ భక్త
నిర్మలమతిగనుచేయుమీశా- నిజభక్తక్లేశవినాశా
ధర్మమోమరచుటలోకేశా- ధగపరాంకుశదాసప్రాణేశా భక్త

మధ్యమావతి. ఆది - ౧౨౬-

హరినారాయణయనవేజనులారా- జనులారా దినము॥ హరి
అరిషడ్వర్గము- లంటకమును పే- హరిక్రమములను భయము గలుగకమును పే॥ హ
ధనమనేదుమదము- తగుమనమును పే ఘనరోగములచే కప్పకమును పే। హ
దుర్విషయములందు- దూరకమును పే- గర్వమునిక్కలి - గలుగకమును పే॥
వరకవులతో వా- దాడకమును పే పరస్త్రీలపై మతి- పారకమును పే॥ హరి
దుష్టులస్నేహము దొరకకమును పే - కష్టములకంట్లకు- గారకమును పే। హరి॥
కోపమనేదుగాలి కొట్టకమును పే- పాపములకబ్బాలై - పోకమును పే। హరి
దురహంకారులై-దొగ్గకమును పే- పరాంకుశదాసునెడబాయకమును పే॥ హ

కాఫి- ఆది- ౧౨౭-

మేరేరాం-జీదరారే- అరె మేరే-

అరే- ఆరేజబాబై-టోరే. అగానీకసు- పోరే- అబ్బుందయరకోరే॥ మేరే
కిరే గుసాకృష్ణము-రారే. అంక్యాగునాకి యారే-అమారేసేబోలోరే॥ మే
క్యారే-దాసజనన్కెప్యారే-అమారేబర్ - లేరే-మాదామక్కరోరే॥ మేరే
తేరే-చరణహోంతు-దేరే- పరాంకుశతుమారే- బినాహాకొయినహీరే॥ మే

కందార్థనామము. శంకరాభరణము. చాపు. ౧౨౭.

పట్టుగనిమదిబట్టితి। నెట్టిరిబఁగ దేవతలనునీపదములకుఁగ.
బెట్టితిదండమునికఁజే పట్టుమునను వేగదివ్య-
పట్టాభిరామా-పాలింపవే పరాంకుశనామా।
దిట్టముగఁబ్రహ్మాదు- లిట్టికరిని నేలి నట్టివేగమైత్రిజగ ఁజట్టినన్నేలుమో॥ ప

శంకరాభరణము. చాపు. ౧౨౮.

వరదుఁడవనినీనామము-స్థిరమతిలోభజన సేతుశ్రీరఘురామా॥
మనువలయుఁగనుగావవె। ధరమానసహంసచక్ర-
ధరభక్తపాలా। పరాంకుశ। దాసానుకూలా॥
ధరలోనీదివ్యశ్రీచరణాంబుజములనే నెఱనమ్మియున్ననన్నుఁ రమతసేయకు
ధర.

శంకరాభరణము. చాపు. ౧౨౦.

తల్లివితండ్రివిగురుఁడవు। యెల్లహితులునీవటంచు నెంచితిమతిలో-
చల్లనిచూపులఁజూచి శ్రీవల్లభనన్నేలుపారా.
ధారగంభీరా। పిలిచితేబల్క. వేరానధీరా॥
నేరమేలనాపై- నేంచేవుదోషవు। దారశ్రీపరాంకుశ। దాసపాలితపారా।
ధార॥ శంకరాభరణము. చాపు. ౧౩౧.

ఆపద్బాంధవనాయెుక। పాపములెడబాప మింకేపన్నగశయనా।
నీపదయుగళముగమ్మితి. శ్రీపతికరుణించినన్ను-
చేబట్టుకోరా। నామనవిని। జేకొనవేరా॥
కోపమేలరపరాంకుశనామనాపాతావములనుదీర్చు-దయతో వేగమెనన్ను
చేబట్టు

—*—

శంకరాభరణము. చాపు. ౧౩౨.

మొరబెడితినిరామాయని। ధరబడితినిశరణటంచు ధవపతినినునే.
వరమడిగితిగరుణించవె। దరణిసుతారమణనన్ను-
దరిజేర్చవేరా।పరాంకుశ। దాసవిహారా॥
కరిమొరవినినీచ-క్రంబునమకరిని। శిరముదునిమినట్టికరుణనొసగినన్ను। దరి

శంకరాభరణము - చాపు - ౧౩౩.

నగధారివనునీవెందుకు । మరచితివో నాగ్రియునై తిమాసలిరకు నా
బిరుదుకుదక్కువసేయక । పరిపాలనచేయవేగ-
పాహిటురారా - రామానాథ - బల్కవిదేరా॥
కోరికలొనగుగో- కులపుత్రకలుషవి- దారాపరాంకుశ- దాసపోషకవేగ
పాహి।

మంగళము- పున్నాగవరాళి - చాపు - ౧౩౪-

మంగళంమంగళం - జయాశుభ - మంగళంమంగళం॥
మంగళంజయ- రంగశ్రీచిత్త- భృంగభార్గవి- భంగచరితతే॥మంగళం॥
రాజనుతవిభీషణా- కలుషహా- రణజితఖరదూషణా
రాజనుజనపోషణా - జితతేజ- రతినాథమృదుభాషణా
రాజనుతఖగ- రాజవాహదేవ - రాజరక్షగజ- రాజవరదతే॥ మంగళం॥
క్రూరతనుజహరణా - హరేరామ- కృష్ణజగదోద్ధారణా
ఆర్యపూజితచరణా- కౌస్తుభమణి - హారదివ్యాభరణా
కూరజనకశ్యం- గాగమందరో- ద్ధారదివ్యపాదారవిందతే। మంగళం॥
శ్రీరామపతిఆంజనా- వరనందనా- శ్రితపాదమణిరంజనా
దారిద్ర్యభవభంజనా- పరాంకుశ- దాసహృదయారంజనా
క్షీరశ్రీరఘు - వీరజలధిగం - భీరమహాదివ్యక్షీరనిలయతే॥ మంగళం

ఆరగింపు- పంతువరాళి- ఆది-౧౩౫-

ఆరగించుశ్రీరామప్రభో. ఆరగించుమా॥

ఆరగించుమంచిపసగల- అన్నముదధిఘృతపక్వమైన
సూరలుసారువడియముల్లెల- నూరుగాయవినోదముగనే॥ ఆరగించు
అప్పడములొబ్బట్లుకోత్తకంది। పప్పునెయ్యిబహువిధపచ్చడి
దప్పళమ్ముల్లప్పాలుబూరెవిచి- త్రముగలవడదోసెపాయసమునే॥ ఆర
చెరుకుపానకముచక్కెరము । ధుకముగతేనియజున్నుచక్క-
రరటిఫలములుచిత్రమైనవ। ససతోలలుగోపాలుమీగడనే॥ ఆర
ఆనతోపరాంకుశదాసుడు । చేసి విందువేకోనియిప్పుడు
భాసురముగబసిడిబంగారు। పళ్లెములోజానకితోడనే॥ ఆరగించు

విడియము - పంతువరాళి - చాప - ౧౩౬.

కప్పురంపు విడెములందిచ్చెద గైకొను । కరుణతో పాహి రామప్రభో ॥
అపరంజి వన్నెయైన । యాకువక్కలు జేర్చి । శశివదన సంకాశనీ । దప్పి దీరనని
దో ॥ పరిమళమైన కేసరి పత్రి పచ్చకర్పూరము । ఖర్జూరఖండములు జాజి ఫలముతో
గూర్చిన ॥ కపు ॥
పచ్చకర్పూరము మంచి పసగల యేలకు । లెచ్చె లవంగములిత వగమిచ్చిన ॥ కప్పు
సరసిజనాభనీ । చరణాంబుజములకు । ధరణి పరాంకుశ । దాసుడర్పించిన ॥ కప్పు

శయ్య - మధ్యమావతి - ఆది - ౧౩౭.

లేరా పడకింటికి శ్రీరఘు । ఏరా తడవాయెను వేగమె । లేరా ॥
లేరా సీతాప్రియ కులోద్ధార రాఘవ మహా దశరథనుకు
మారా శ్రితజనసుర భూజ । చేరరమ్మని నిను బిలిచెను ॥ లేరా
రామా పవనజనుత జలధర । శ్యామా కరుణాకర సభరణను
త్రామానందిత వసుధాత్మజ । ప్రేమమీరగ నిను రమ్మనె ॥ లేరా
బాలార్క్వజ రాజమానను । ఫాలాగర్వాసవపంకశని
రమ్యాలనినుజూడగ నేడాళి । జాలజానకి నిను రమ్మనె ॥ లేరా
దాసజనపాలన యోధ్యపి । వాసా శతకోటి తపన సం
కాశా పరాంకుశ దాసవిలాసా సీతా నిను రమ్మనె ॥ లేరా

పవ్వళింపు - నాదనామక్రియ - చాపు - ౧౩౮.

పవ్వళించుమి పవ్వళించు । రామ । ఛత్రచివ్వున పవ్వళించు ॥
పవ్వళించుమి సీ । తావడతితో గూడి
రవ్వసేయక మ్లానై పువ్వుల పాన్పుపై ॥ పవ్వ
కిలకిలమనుచు వె । న్నెల తేటనగు ముగ్ధ
పలుకులాలింపుము । పంకజాక్షినిగూడి ॥ పవ్వ
నవరత్న కాంతులు । న్నతమైన కేళికా
భవనంబులో పిరుల । పాన్పుపైహరి నీవు ॥ పవ్వ
గొప్పగు బంగారు । గొలుసు పట్టెల చేత
జప్పరంబొప్పమం । చంబుపైహరినీవు ॥ పవ్వ
సరిగె తలగడదిమ్మ । సరిగంచు దుప్పటి
పరచిన యపరంజి । పడకపైహరినీవు పవ్వ

విరిసరంబులుమంచి। తురువేరుదవనము
మెరయంగర్పించ్చిన మేత్రైపైహారినీవు॥ పవ్వ
చల్లనివన్నీరు। జవ్వాదుగంధము
చల్లినగద్దెపై- జక్కగాహరినీవు॥ పవ్వ
దయతో పరాంకుశ। దాసునేలినహరి
హాయనవైరిదళితశ్రీ। యాంబుజముఖిగూడి॥ పవ్వ

లాలి-ఆనందభైరవి- చాపుతాళ.

శ్రీరమారమణలాలి। యాశ్రిత। శేషేంద్రపర్యంకలాలి
క్షీరాబ్ధినిలయలాలి। సురవరా। శ్రితపాదయుగళలాలి॥ ౧
వారిచరరూపమెత్తిసోమకుని। వధియించివేదములను
నీరజాసునకిచ్చిన। నిగమసంరక్షకరూపాత్మలాలి॥ ౨
సురలకోసరముసింధు। వైనిలచిమందరగిరిని మోయుచునిలచి
వరకమఠమైవేసిన। దేవదేవ। వాసవరక్షకలాలి॥ ౩
ధరణినబ్ధిలోనూకను। మదిలోనదలచినకనకనేత్రుని
వరహావతారమెత్తి. వధియించు। వనజభవజనకలాలి॥ ౪
హరియెక్కడున్నాడనెనే। దైత్యేంద్రుడడుగ। బిడ్డకుకోరకై
ఆకుదారస్తంభమందు। పుదయించి। నరసింహలాలి॥ ౫
అమరగణములనుబ్రోవ। స్వర్గలోకమునుబలితానేలగ
నముచిసూదనునికజుడై. యాబలిని। నణచినస్థిరలాలి॥ ౬
ఇరువదొకమారుధరణి। పతులశిరములనరికితలముపై
చెరమునసురిశంపిన। మాభయంకరపరశురామలాలి॥ ౭
దినమణికులాబ్ధి- యందు। దశరథాధిపసూనుడైజనించి
జనకరాజసుపుత్రిచే। కొనిరావణునిజంపు రామలాలి॥ ౮
ఖలప్రలంబాదిదైత్యుని। శిరములుప్రక్కలుగానాసోకమెట్టిచే
నిలపై సిగూర్చియశము। బొందిన। బలరామమూర్తిలాలి॥ ౯
భూమిభారముదీర్చను। భువిలోన. బుట్టినుబులనుగొట్టి
క్షేమమునుసొసగిఖ్యాతి। బొదిన- శ్రీకృష్ణదేవలాలి॥ ౧౦

కలికితురగమునునెక్కి కరములో। ఖడ్గాయుధముధరించి
ఖలుమ్లేచ్ఛులై నిజనులు। కలికివై। ఖలతించు దేవలాలి॥
పక్షిరాడ్వాహనుడవై। వచ్చిన। ధృష్టకోటకలుతీర్చి
రక్షించుననుచితముగ- శ్రీమత్పరాంకుశావతారలాలి॥ ౧౨

జోల- నవరోజు- చాపు- ౧౪౦.

జో జో శ్రీరామ జో జో నిగమసారా। జో జగత్పతిసకల। దోషపరిహారా॥ జో జలజదళనేత్ర। జో ఖరవిదారా। జో కనకజాంచిత్త-చోరసుకుమారా॥ జో జో భూతలేంద్ర జో। జో మధురభాషా। జో భుజంగమశయన। మునిజనగణతోషా। జో భువనమోహన। జో దీనపోష। జో భూమిసాధుల సోమసూర్యవేషా జో జో॥

జో కలుషహరణ జో। జో తులసిదామా। జో కపటనాటకసూత్రజనకామా॥ జో కనకమయభూష। జో ఘనశ్యామా। జో కరివరదనందనసుతపుణ్యనామా। జో పరమపురుష జో। జో కనకచేలా। జో పంచశరజనక। మృగునాలనాలా। జో పద్మజాభినుత। జో యమునకాలా। జో పరాంకుశనామ। సూక్తులబాలా॥

ఈమెచ్చురీ వ్రటి ౧౧కీర్తనగా నుండిననిచ్చట నుపయోగింపవలయును.

సౌరాష్ట్రము- రూపకము-

శ్రీజానకీకుచకుంకుమ। చిహ్నాంకితవక్షా
రాజీవదళాక్ష రఘు। రామా హెచ్చరిక॥
దశరథనృపగర్భాంబుధి శశధరవరనామా
దశశతలోచనవైరివి। దారా హెచ్చరిక॥
తాటకీమాయాచయవిట। తాటకవరబాణా
హాటకగర్భాపరపరి। హారా హెచ్చరిక॥
శశిధరవరబాణాసన। విషకలితప్రతాపా
దశకంధరదశశిరని। ర్దళితా హెచ్చరిక॥
శరనిధిగర్వవిదారిత। సాయకవరహస్తా
శరదిందుతుషారయశ। స్యాంగా హెచ్చరిక॥
ధరణిపరాంకుశదాస్య- త్పరసీరుహనిలయా
కరుణారసభరణాధవ। వారణా హెచ్చరిక॥ శ్రీ॥

మేలుకొలుపు - భూపాళము - ఏకతాళము-౧౪౧.

మేల్కొలు శ్రీదశరథసుకుమారక - మేఘశ్యామలాభ మేలుకో
చాలతెల్లవారెచాలించుమీనిద్ర - స్వామిరామచంద్ర మేలుకో॥ రామా॥ మే
ఆర్యానుతభవహరతూర్పుదిక్కున - నాదిత్యుడుదయించె మేలుకో
సూర్యచంద్రనేత్రమజనరక్షకదివ్య - శౌర్యావధార్యుడ మేలుకో। రామా
తిరుమంజనమునకుదివ్యపురుషులిదో - తీర్థము దెచ్చిరి మేలుకో
ధరణిజపతిచక్రధరజగన్మోహన - దయజేసివేగమె మేలుకో। రామా॥ మే
పుష్కరంబులుమంచిపొన్నతులసిమిన్ను - బూజింపదెచ్చిరి మేలుకో
పుష్కరసంభవపూతచరణాబ్జ - పొంకముతోనిక మేలుకో॥ రామా॥ మే
సకలసురులుస్వాములువచ్చియున్నారు - జాగుసేయకవేగ మేలుకో
మకరకుండలభూషమన్మథసమవేష - మారుతాత్మజపోష మేలుకో॥ రామా
పరమభాగవతులుబాగుగమీముందు - భజియించుచున్నారు మేలుకో
కరుణింతువనిపరాంకుశదాసుడిదోవచ్చి - కాచుకున్నాడయ్య మేలుకో॥ రా
రామరఘుకులసోమ రాక్షసకులభీమ భూమిజహితకామ॥ ।మేలుకో
కామారినుతనామ కామితఫలధామ నామొరాలకించి॥ మేలుకో



మంగళము - శ్రీరాగము - ఆది- ౧౪౨.

స్వామిశ్రీమనోహరాయ - జయమంగళం-బాల
సోమవదనాయ - శుభమంగళం॥ స్వామి

కామజనకాయరత్న - ఖచితదివ్యభూషణాయ
సోమకాసురభంజనాయ - శుభమంగళం॥ స్వామి
పరమపురుషాయకరి - పరితాపహరణాయ
సురరాజపూజితాయ - శుభమంగళం॥ స్వామి
క్రూరభవవిధ్వంసాయ । కోదండధరణాయ
శూరాయరఘువీరాయ । శుభమంగళం॥ స్వామి
కోమలాకారాయపరాంకుశదాసపోషణాయ
సోమసూర్యనేత్రాయ ॥ శుభమంగళం॥ స్వామి

పరాంకుశదాసుకీర్తనలు - ముగిసెను.



శ్రీమతే రామానుజాయ నమః

పరాంకుశదాసుచే - రచియింపఁబడిన
పట్టాభిరామ సీసపద్యములు.

శ్రీరఘువల్లభా శ్రితభక్తమందార శ్రీవేయభూషసాగరగభీర
కరుణాసముద్రశంకరపాపసంహార మహితప్రతాపనిర్మలశరీర
వనజాతనయనగర్వాసురమదహార । సంసారతాపసంచయవిదూర
మృదుభాషసకలసన్మునిమానసవిహార । ధరసుతాహితభవదళితశూర
మిహిరకులభూషణా మహామేరుధీర । మారసమతేజరాజకుమారవీర
శ్రీపరాంకుశదాసపూజితపదాబ్జ । రాజసుతదివ్యపట్టాభిరామభద్ర।
శ్రీరఘువరపుత్రసింధుబంధసుగోత్రభిత్పుత్రజైత్రకుంభీరశిక్ష
కపటనాటకసూత్రకమనీయగుణగాత్ర । కనకచేలవిచిత్రకమలహస్త
సర్వలోకపవిత్రసాధుపుంగవమిత్ర । కంధిభంగచరిత్రగరుడవాహ
చంద్రభాస్కరనేత్రసన్మునివరపాత్రమంగళచారిత్రమదనజనక
కంజభవశంకరస్తోత్రకమలమిత్ర । ధాత్రిసంరక్షలక్ష్మీకళత్రచైత్ర
శ్రీపరాంకుశదాస॥ ౧

అమృతాబ్ధినిలయబ్రహ్మాండదేహాకార । భూతభయంకరాద్భుతచరిత్ర
అంగజజనకభుజంగరాట్పర్యంక । పరమయోగీంద్రహృత్పద్మమిత్ర
వైకుంఠపతికరివరదదివ్యశరీర । సకలజీవాత్మపోషణవిచిత్ర
కాంచనాంబరదివ్యకౌస్తుభమణిహారవైనతేయతురంగవనజనేత్ర
పద్మబాంధవదీప్తిరూపజితచైత్ర । పాకశాసనవినుత మాంపాహిపాహి
శ్రీపరాంకుశదాస॥ ౨

శరణుదశరథబాలశరణుభవ్యసుశీల । శరణుజానకీలోలశరణుశరణు
శరణుకలుషవిదూరశరణుశరధిగభీర । శరణుశ్రీరఘువీరశరణు
శరణుసురపతితోషశరణుశ్రితజనపోష । శరణుమానుషవేషశరణుశరణు
శరణుత్రిభువనభరణశరణుదితిసుతహరణ । శరణుసరసిజచరణశరణు
శరణువక్రాదివిధ్వంసిశరణుశరణు । శరణుచక్రగదాహస్తశరణుశరణు
శ్రీపరాంకుశదాస॥

దండము దశరూపధర నీకు సాష్టాంగ । దండము దనుజమర్దన మురారి
దండము కౌసల్యాతనయ రాఘవ నీకు । దండము మహితప్రతాపచరిత
దండము తాటకాంతక చక్రధర నీకు । దండము శతకోటితపనతేజ
దండము కోదండధర సురార్చిత నీకు । దండము కమలచిత్తాంతరంగ
దండమినవంశచంద్ర వేదండవరద । దండమిదె నీకు గైకొమ్ము ధవళనయన
శ్రీపరాంకుశదాస ॥ ౫

రామగోవింద క్షీరాబ్ధికన్యకచిత్తహరణ రారా చిత్తచరణ రార
కంజజవినుత సంకర్షణ రఘుకులో । త్తుంగ రారా రతిధుంగ రార
అండజవాహ బ్రహ్మాండనాయక చంద్ర । వదన రారా దైత్యమదన రార
కరిరాజవరద భాస్కరధామ జలజాత । నయన రారా భోగిశయన రార
సమయమిదె సుమ్మి హరి నన్ను సంతరింప । కరుణమతినిల్పి రావె నా కాంక్ష
దీర శ్రీపరాంకుశదాస ॥ ౬

లక్ష్మీశ నతజనోల్లాస జగద్రక్ష । కామారివినుత పంకజదళాక్ష
పతితపావన శేషపర్యంక హేమాక్ష దారుణజంభారితనయశిక్ష
కమలజార్చితపాద ఖరదూషణవిపక్ష । నక్షత్రలోలవిశాలవక్ష
రక్షితామరబృంద రావణానుజపక్ష । నరకాంతకాకరుణాకటాక్ష
ద్రోహమెంచక నన్నేలు ధృష్టరాక్ష । సాంతకము రారి కరుణించు శబరిరక్ష
శ్రీపరాంకుశదాస ॥ ౭

నమ్మితి నిన్ను నేనలినాప్తకులదీప । యమృణాబ్ధిశయన మహానుభావ
నమ్మితి నిన్ను నేనలినాప్తశశినేత్ర శక్రారిమథన సుశ్యామగాత్ర
నమ్మితి నిన్ను నేనలినసంభవవంద్య పన్నగారితురంగ పద్మనాభ
నమ్మితి నిన్ను నేనారదార్చితపాద । మురదైత్యహర జగన్మోహనాంగ
అఖిలలోకేశ నా తప్పులన్ని గాచి । నన్ను గరుణింతువని నిన్ను నమ్మినాను
శ్రీపరాంకుశదాస ॥ ౮

రక్షించు త్రిభువనరక్షకసర్వేశ్వర । రక్షించు నను ద్విజరాజవదన
క్షించు మానాథ రక్షలోకేశ్వర । రక్షించు నను లంకరాజమథన
ంచు రవిపుత్రపక్ష రమేశ్వర । రక్షించు నను హరిరాజశయన
క్ష్వాకురాజకులేశ్వర । రక్షించు నను హరి రామ యనిన
దనాపక్షముండి ॥ యాతనమె నన్ను రక్షించు పక్షిగమన
౯

దాశరథిరంద్రివై నను వేగపోషింపు । నాతోడునీడవై నన్నుగాచి
నాపాలిధనమవై నన్నెప్పుపాలించు । నాప్రభుడవై యుండి యాదరించు
నాదునఖుండవై నాశంకలనుదీర్చు నాబంధువై నన్ను నయమున జూడు
నాభ్రాతవై యుండి ననుగరుణించు నా । కులదైవమై నాదుకోర్కులొనగు
నాకులాచార్యుడుగనుండి నయముగాను । సకలవిద్యలనెల్ల నాకభ్యసించు ౧౦
శ్రీపరాంకుశదాస॥

సమయమైనప్పుడుస్మరణజేయునశక్తికలుగునో కలగదో గనుకనిపుడె
నారాయణా రామనరసింహ గోవింద । రాజాధిరాజపురాణపురుష
అక్రూరవరద నిత్యానందలోకేశ । వాసుదేవముకుంద వారిజాక్ష
యనియాత్మలో నిన్ను గానియాడి భజియింతు । నెపుడు నీ పేరులకింతగాను
బ్రతికియున్నంతలో నీదుపాదభజన । మరువలేనయ్య నామదివరములిమ్ము ౧౧
శ్రీపరాంకుశదాస॥

నీనామగానంబు నిరతంబు జేయునే । నారదుండసుగాను సక్రమధన
పూని నీ చరణంబు పూజించుచుండనే । ధ్రువభూపతిని గాను దోయజాక్ష
ఘనముగా మొరపెట్టి కావుమంచని వేడ । దంతీంద్రుడను గాను దైత్యహరణ
బాలత్వముననుండి భక్తిమై నుంచ । బ్రహ్లాదుననుగాను బ్రహ్మజనక
యటివారిలోనే నెక్కపెట్టువలెను । గోరిభజియింతు నా శక్తిగొలదినిపుడు ౧౨
శ్రీపరాంకుశదాస॥

శ్రీరామ నీనామసారము రుచిమెల్ల । పార్వతీశ్వరుడైన భర్గకెఱుక
రఘురామ నీపాదరజమహత్వంబెల్ల । రాతినైయున్న యానాతికెఱుక
జయరామ నీయొక్క సత్యవాక్యములెల్ల । శరణుజొచ్చిన విభీషణునికెఱుక
బలరామ నీయొక్క బలపరాక్రమమెల్ల । వరమహాబలిచక్రవర్తికెఱుక
నెరయ నీభాగవతులెల్ల నీదుమహిమ । నెరుగుదురుగాని నావల్ల నెరుగదర ౧౩
మ శ్రీపరాంకుశదాస॥

బ్రహ్మాండములు పరబ్రహ్మవు నీవె । భూస్థలములు నదులు వేదములు నీవె
ప్రణవంబులైన షట్యపఃవిజలధులు నీవె । గోపతిబ్రహ్మ సద్గురువు నీవె
అణురూపములు నగ్ని నాకాశములు నీవె । క్రతువులు జంద్రభాస్కరులు నీవె
గ్రంథశాస్త్రములు గనకాద్రివనములు నీవె । వాయువులు సకలజీవములు నీవె
ఇట్టి ప్రబలిన స్వామిని నెసగుభక్తి । దలపనేనెంతవాడ భూతలములోన ౧౪
శ్రీపరాంకుశదాస॥

పాహియటంటినిపాలింపవే క్రూర । భవవిమోచనభక్తపారిజాత
వందనమంటినీవశునిగసన్నేలు । వాసవార్చితహస్తివరదరాజ
దండమంటినినిన్ను దయబూడుదివ్యకో । దండశరదనుజదళితశూర
శరణంటినాదుకలుషములన్నద్రుంచుశీకంఠవిల్వాచ్ఛేదకామజనక
కోరిభజియింతునీవునాకోరికలను । దీర్చిరక్షించుమనువేగదేవదేవ
శ్రీపరాంకుశదాస। ౧౫
సాకేసారెకునిన్నుస్మరణజేసెదనంటె । చిత్తకమలంబునాస్థిరముగాదు
నిత్యసుసొకసారినినుదలచుదమంటె । దారిద్ర్యపాపముల్ దలపనీదు
భక్తితోనెళ్ళడెనభజనసేసెదనంటెబలుకాకినాలుకబలుకనీదు ॰
పుణ్యకథలనైనబూనివిందామంటె । దుష్టబాధలనేమితోచనీదు
పూర్వజన్మంబుననునిన్నుబొందనీదు । గనుకనెటులైననీభక్తిగలుగజేయు
శ్రీపరాంకుశదాస॥ ౧౬
విషయలోలునినన్నువేగమెదరిచేర్చు । వేదాంతసంవేద్యవిశ్వరూప
తాపసుండనునన్నుదయతోడజేబట్టు । దీనరక్షకమేరుధీరవర్య
మాపాతకుడనన్నుమన్నించుపున్నాగ । శయనశుకవినుతవిశాలవక్ష
భీతుకాడనునన్నుప్రియముతోబోషించు । సకలమునిహృత్పద్మజలజమిత్ర
బుద్ధిహీనునినాకుసద్బుద్ధినొసగి । కాచిరక్షించుహరినన్నుగన్నతండ్రి
శ్రీపరాంకుశదాస॥ ౧౭
శ్రీరామరామయనిచింతించనాభారం । నిక్కముననుగావనీదుభారం
లక్ష్మీనాథుండనిరమ్మనన్నాభారం । నీపాదములుజూపనీదుభారం
అపరాధిపామరుండనిపల్కనాభారం । నిజముగారక్షించనీదుభారం
పలుమారుగొనియాడిపఠియింపనాభారం । నాదుకోరికలీయనీదుభారం
నీదుచరణంబునెరనమ్మనాదుభారం । నాదుదుష్కర్మములుద్రుంచనీదె
భారంశ్రీపరాంకుశదాస ౧౮
దేవేంద్రవినుతనాదిక్కెవ్వరున్నారు । నిన్నువినానాకునీరజాక్ష
నాపక్షముండినన్నాదరించకయుంటె । నీవిరుదుండేలనిగమవంద్య
పాతకుండనునన్నుపాలింపకుంటెనీ । కపకీర్తిగాదనాగారివాహ
యెన్నివెతములచేతవిన్నవించినగాని । మన్నించవిదియేలమదనజనక
కష్టపెట్టకనన్నుగరుణతోడ । గాచిరక్షించుశ్రీవేణుగానలోల
శ్రీపరాంకుశదాస॥ ౧౯

జలచరపతినీకు శరణంటిదాబేలు । మూర్తినీపదముల మ్రొక్కితిప్రభు
సూకరరూపనేను భయముంగళముయంటి । నరహరిమూర్తినే నభయమంటి
వామననే నీకువందనమంటినో । భార్గవదేవనీపాలబడితి
దాశరథిరామదండమంటిని రేవ । తీనాథనీ వెనాదిక్కంటి
శ్రీకల్క్యవతారనీపదయుగములు । నేను నెరనమ్మి నుతిసేతునిరతము
గను శ్రీపరాంకుశదాస॥ ౨౦
కావవే శ్రీచిత్తకమలభాస్కరదయ జూడవేయే వేళ సుందరాంగ
నాపాపములు బాపినన్ను బావనునిగా జేయ । వేభక్తరంజితపదాబ్జ
నా నేరమెంచకనాకోర్కదరిజూపి । రక్షించవే నాగరాజశయన
నీవె నాగతియంచు నెరనమ్మితినినన్ను । దయజూచిమేలవే దాసకల్ప
పాతకునినన్ను జేబట్టుపద్మనాభ । జాగు సేయక కరుణించు బాగుమీర
శ్రీపరాంకుశదాస॥ ౨౧
నామొరవిని వేగనన్ను గావుమినంద । నందనగోవిందనారసింహ
కోపమేలనునింక గోవిందనాపైని । గోపికారమణ నాకొదవదీర్చి
పాపకర్మనానాదుపరితాపములుబాపి । పాలనసేయుగోపాలమూర్తి
నీవెనాగతియంచు నెరనమ్మితినన్ను । దయజూచిమేలనీదాసునిగను
ఎంతవేడిననీకునాయందుకరుణ । రాదునే నేమిసేతు శ్రీరమణినాథ
శ్రీపరాంకుశదాస॥ ౨౨
రవికోటితేజనారదనుతనీదివ్యముఖము జూపవిదేలముద్దురంగ
మన్నించు నీవునామనవిచేకొనిరొక్క । ముచ్చటాడవిదేల మోహనాంగ
కృపకటాక్షించినా క్రూరపాపము ద్రుంచి । కనులజూడవిదేలఖగతురంగ
నీపాదయుగళంబు నెరనమ్మితిని నాదు । పలుకులువినవేల భవవిభంగ
నీవెనాదిక్కంటినిని మర్లాంగ। నన్నుగరుణించులక్ష్మీహృస్థలినభృంగ
శ్రీపరాంకుశదాస॥ ౨౩
పలుమారునిన్ను నేబిలచినబల్కవు నాపాపమేమిపన్నగశయన
శరణాగతునినన్ను సంరక్ష జేయవు । నాకర్మమాధవ నాశచరిత
నయముతో వేడిననను గరుణించవు । నాతప్పు లేమిరో నళినహస్త
శ్రీరామగోవిందయనినా మొరవినవు । నాపూర్వఫలమేమి నళినచరణ
వాదులెందుకు నీకు నావద్దప్రభువు । కలసిమాటాడకుం డేలవదలకీను
శ్రీపరాంకుశదాస॥ ౨౪

శ్రీరమాపతినాదుచింతమాన్పవిదేల - బాలగోపాలసన్నుతపాల
మాటికు బ్రతిమాటలాడి దేల - రామభూపలలామరామరామ
శరణుచేకొని నన్ను సంతరించవిదేల - వారిజాతాక్షసువర్ణచేల
మరియాదలోనాదుమనవిచేకొనవేల - నారదార్చితకరుణావిశాల
ఎలనన్నేలుకోవుయీవేళజాల - మేలనికనీకుభూరికృపాలవాల
శ్రీపరాంకుశదాస॥ ౨౫
కరిగణపతిమా స్తికములునీకెన్నిచ్చెబాండవసతియెంతసైకమిచ్చె
రవిసుతుడునీకెంతలంచమిచ్చెను రావణానుజుడునీకెన్నినలుయిచ్చె
గౌతమసతింత్న కంకణంబెన్నిచ్చె ప్రహ్లాదుడెంతటిభాగ్యమిచ్చె
ముచుకుందునీకెన్నిమోహరీమాలిచ్చెగుజ్జుకానుకలెన్నికొంచవచ్చె
నిట్టిజనులందరులగౌరవించినట్లు - నన్నుగరుణించవదియేలనాగశయన
శ్రీపరాంకుశదాస॥ ౨౬
రఘువంశతిలకరారతినాథజనకరారాజభూపాలశ్రీరంగరార
నరిసారినేత్రరానాగేంద్రశాయిరానారాయణాపుణ్యనామరార
మారుతిగమనరామదగజవరదరా - మావతిజితరూపమదనరార
సద్ధర్మశీలరాసంకటవినాశరాచక్రాబ్జకరరామస్వామిరార
సూర్యసుతరక్షనీమోముజూపరార । నేరమెంచకవేగనన్నేలుకోర
శ్రీపరాంకుశదాస॥ ౨౭
దశరథరాజనందనుడనై జన్మించి - రాతినినాతిగాఖ్యాతిబరచి
ధూర్జటివిల్లునుదునిమిసీతను బెండ్లియాడితాతాజ్ఞచేనడవికేగి
ఖరదూషణులగొట్టిఘనవాలిబోరియించి - వానరకోట్లచేవనధిగట్టి
అలకుంభకర్ణభూతలమందుబడగూల్చి - దశకంఠుపదితలద్రుమ్మరముత్రుంచి
ఘనవిభీషణునకు లంకగలుగజేసి। ఖ్యాతిజెందినహరినన్నుగారవించి
శ్రీపరాంకుశదాస॥ ౨౮
ధారుణిభారంబుదగదీర్చుటకుగాను - నందసుపుత్రుడై యవతరించి
గోపాలకులతోడగోగణంబులమేపి - కాళీయఫణియుపై ఘల్లుమనగ
తాండవమాడియుద్దండపరాక్రముడై వెలసియావలగిరిద్రేవలనెత్తి
కంసునిపధియించిఖలులందరులగొట్టి । దుర్యోధనాదులదునిమివైచి
పాండవులకహస్తినాపురంబమరజేసి - ఖ్యాతిజెందినహరినన్నుగరుణజూడు
శ్రీపరాంకుశదాస॥ ౨౯

మార్తాండతేజస్సమానసదీప - ఫాలనేత్రార్చితబహుపరాకు
క్షీరాబ్ధినిలయలక్ష్మీచిత్తరుహాభృంగపంచపాండవలోలబహుపరాకు
రాక్షసాంతకమానిరక్షణబిరుదాంక । పన్నగాధిపశాయిబహుపరాకు
హాటకచేలదివ్యవిభూషణఖరశోషపక్షిరాడ్వాహనబహుపరాకు

పరమపదనాథగోవిందబహుపరాకు । పతితపావనగోవిందబహుపరాకు
శ్రీపరాంకుశదాస॥ ౩౦

మంగళంశ్రీదివ్యమంగళాకారజయమంగళంనిత్యశుభమంగళంబు
మంగళంజితరూపమదనగోపాలజయమంగళంనిత్యశుభమంగళంబు
మంగళంధరణిరమామనోహరజయమంగళంనిత్యశుభమంగళంబు
మంగళందశరథకుమారభూపాలజయమంగళంనిత్యశుభమంగళంబు
మకరకుండలభూషణామంగళంబు । మంజుభాషణనిత్యశుభమంగళంబు
శ్రీపరాంకుశదాస॥ ౩౧

శ్రీరామజయరామసీతామనోల్లాస । శ్రితజనానందదైత్యశిక్షలాలి
భూసతిపతిమునిబృందసన్నుతభక్తరంజనయాగసంరక్షలాలి
వనజాక్షవంశపావనసుందరాకార । దుర్జనాంతకభవదూరలాలి
క్రూరరావణధ్వంసకుంజరపరితాప - సంహారకశ్రుతిసారలాలి
దివ్యసాకేతపురవాసదేవలాలి । దీనరక్షణబిరుదాంకధీరలాలి
శ్రీపరాంకుశదాస॥

హేజానకీనాథహేతామరసపాద - హేపరమపదనాథహెచ్చరిక
హేబాలగోపాలహేగోపికాలోల - హేదైత్యకులకాలహెచ్చరిక

హేరూపజితకామహేసూర్యకులసోమహేభక్తజనప్రేమహెచ్చరిక
హేమోహనాకారహేవేదసంచారహేమందరోద్ధారహెచ్చరిక
హేమురారిఖగవాహహెచ్చరిక - హేసురారిసంహారకహెచ్చరిక
శ్రీపరాంకుశదాసపూజితపదాబ్జ - రాజనుతదివ్యపట్టాభిరామభద్ర॥ ౩౨

―――*―――

రామాయణసంగ్రహ - సీసమాలిక.

బ్రహ్మాదిదేవతల్ ప్రస్తుతింపగ భానుకులమందు ప్రభుడవై వెలసినావు
క్రూరతాటకి నేలగూల్చి కౌశికుయజ్ఞ-కరుణతో ద్రుత వేగగాచినావు
శ్రీపాదరజమున శిలరూపమునుదర్ప స్త్రీరూపమైనట్లు చేసినావు
శంభుచాపము ద్రుంచిన సీత బెండ్లాడి - పరశురాముని భంగపరచినావు
జనకాజ్ఞ వనమున జానకితో గూడి చొచ్చి మునులకు నమ్మికిచ్చినావు
కాకాసురుని కొక్కకన్ను చ్చి శిక్షించి - విరాధుతలగొట్టి వేసినావు
ఖరదూషణాదులగడపి రాక్షససమూ[illegible]వధియడియ జేసినావు
జానకిదశకంఠు చెరగొన్న వార్త జటాయువుచేగని ముచ్చటండినావు
దుష్టరాక్షసకబంధుని జంపి స్వచ్ఛ శబరి నా బ్రోచినావు
వాసవవరపుత్రు వధియించి సుగ్రీవునకు రాజ్యమిచ్చి కరుణించినావు
అరపితనయు చే హనుమంతు బంపించి - ధరణిజసతివార్త లెఱిగినావు
వరుణుని చేబట్టి వారధిగట్టించి । తన్నయూధపుల సేతుదాటినావు
శరణు జొచ్చు విభీషణుని రమ్మనుచు నావేళ దయతో గారవించినావు
చుట్టిలంకగవుల బెట్టి వేడుకతోడ - నేకచైత్యాలగూల వేసినావు
చాలమూలబలంబు నేలగూల్చి పేము వేగ - కుంభకర్ణు శిరము గొట్టినావు
రణమందు ఘోరరావణుతలల్ ద్రుంచి । విభీషణునకి రాజ్యమిచ్చినావు
సురమునిగరుడగంధర్వులు బొగడంగ । సీత జేకొని సాగించినావు
వరపుష్పకము నెక్కి వానరాధిపులతో శోభమగిన యయోధ్య కేగి
సీతతోడుత పట్టాభిషేకుడగుచు - రాజ్యమేలిన శ్రీజయలక్ష్మినాథ
శ్రీపరాంకుశదాసపూజితపదాబ్జ - రాజిత దివ్యపట్టాభిరామభద్ర॥ ౩౮

పట్టాభిరామ సీసపద్యములు-ముగిసెను.

శ్రీమత్పద్మినీవల్లభా స్వయసుధాంభోనిధిసంభూతరాకాశశాంకా. శరణాగతార్తిసంరక్షణనిరూఢాంకా - మైథిలీకుచకుంభద్వయపరిలిప్తచందన ఘుసృణకుంకుమమృగమదకర్దమాంకిత ఘుమఘుమిత - శ్రీవత్సవక్షా- త్రైలోక్యరక్షా- తత్పరదక్షా - గంధవాహనందనార్చిత-సురభిదివ్యప్రసూనవిరాజితచరణారవిందా। దేదీప్యమాననవరత్నఖచితకిరీటకేయూర। మకరకుండలగ్రైవేయ। హారకటకకంకణాంగుళీయకాద్యనర్ఘ్యభూషణాలంకారవిరాజమానప్రభంజనా। రఘుపుత్రతుంగ। కౌశికమునిసవనసంతుష్టవిషణ్ణైతేయకంఠలతికాలవిత్రా । కుపితగౌతమశాపోపహతాభూమశిలాముయాహల్యాశాపవిమోచనప్రదానప్రభావా। మహానుభావా। దేవదైత్యదానవాసాధ్యశంకరకోదండఖండనా। దుష్ప్రేక్షకరోద్దండప్రచండబాహుదండా॥ నిజతనుతేజఃప్రభావ । [illegible] దా। వసిష్ఠాత్రివామదేవకణ్వ గౌతమభరద్వాజ [illegible] విశ్వామిత్ర । గౌతమజాబాలిభృగువస। జమదగ్నికుంభసంభవ। హారీత [illegible]। ముతంగకౌండిన్యశాండిల్య- [illegible] వ్యాస। [illegible]॥సకసనందనాద్యఖిలమహాయోగిజన [illegible] ప్రదా- కౌతూహలాంతరంగా దండకారణ్య [illegible] హృదయ [illegible] ఖరదూషణాదిచతుర్దశసహస్ర [illegible] జనస్థానప్రభంజనా । భక్తజనమనోరంజనా। హారహీరపటీర । తుషార [illegible]। [illegible] చంద్రికాయమాన [illegible] యశస్సాంద్రా। సీతామనఃకుముదచంద్రా। నిఖిలవేదవేదాంతశాస్త్రపురాణేతిహాసప్రసిద్ధానంతచరిత్రా। ధాత్రీపవిత్రా। [illegible] సనకాదిమునిసంస్తుతరస్తోత్రా। మాతంగ [illegible] మంత్రానుష్ఠాన। [illegible] ర్పితదివ్యమహా [illegible] ప్రదాయకా। శ్రీరఘునాయకా మార్తాండ। [illegible] సలిలజ్యోతిర్గగన [illegible] ముఖగజగంధమాధన। [illegible] యొక్క [illegible] ప్రముఖానేకవనచర [illegible] రాజసంసేవ్యమాన పరిశోభిత । [illegible] శరదమానిగాన [illegible] నిమిషసందోహమానస [illegible] దశకంఠకంఠవినిర్లుంఠనసమర్థా । [illegible]

తసీతాసమేతస్య శ్రీస్తోత్రా- ఆస్మో శరకత దివ్యదేశాధివాస మహాభాగ్య
వతేజనక్యా పాకటాక్షపాత్ర శ్రీపరాంకుశదాస హృదయనివాసా - ...త
రఘునందనమస్తే నమస్తే నమః॥ పూర్ణాకమగిసెను.

శ్రీరామమంగళశాసనాష్టకము.

మంగళం కోసలేంద్రాయ । మహనీయగుణాత్మనే । చక్రవర్తితనూజాయ । సార్వభౌమాయ మంగళం ॥ ౧

వేదవేదాంతవేద్యాయ । మేఘశ్యామలమూర్తయే । పుంసాం మోహనరూపాయ । పుణ్యశ్లోకాయ మంగళం ॥ ౨

విశ్వామిత్రాంతరంగాయ । మిథిలానగరీపతేః । భాగ్యానాంపరిపాకాయ । భవ్యరూపాయ మంగళం ॥ ౩

పితృభక్తాయ సతతం । భ్రాతృభిస్సహ సీతయా । నందితాఖిలలోకాయ । రామభద్రాయ మంగళం ॥ ౪

త్యక్తసాకేతవాసాయ । చిత్రకూటవిహారిణే । సేవ్యాయ సర్వయమినాం । ధీరోదాత్తాయ మంగళం ॥ ౫

సౌమిత్రిణా చ జానక్యా చాపబాణాసిధారిణే । సుసేవ్యాయ సదాభక్త్యా । స్వామినే తవ మంగళం ॥ ౬

దండకారణ్యవాసాయ । ఖండితామరశత్రవె । గృధ్రరాజాయ భక్తాయ । ముక్తిదాయాస్తు మంగళం ॥ ౭

సాదరం శబరీదత్త ఫలమూలాభిలాషిణే । సౌలభ్యపరిపూర్ణాయ । సత్త్వోద్రిక్తాయ మంగళం ॥ ౮

హనుమత్సమవేతాయ । హరీశాభీష్టదాయినె । వాలిప్రమథనాయాస్తు । మహాధీరాయ మంగళం ॥ ౯

ఆసాద్య నగరీం దివ్యా । మభిషిక్తాయ సీతయా । రాజాధిరాజరాజాయ । రామభద్రాయ మంగళం ॥ ౧౦

మునిమానసహంసాయ । మారసుందరమూర్తయె । సీతాబ్జపత్రనేత్రాయ । సీతారామాయ మంగళం ॥ ౧౧

సంపూర్ణము.